# పలు బీటీ రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి వాసంశెట్టి సుభాష్ శంకుస్థాపన



రామచంద్రపురం, మేజర్ న్యూస్ : రామచంద్రపురం నియోజకవర్గంను అభివృద్ధి పథంలో నడిపే దిశగా పలు బీటీ రోడ్ల నిర్మాణ పనులకు శుక్రవారం ఉదయం రామచంద్రపురం మండలం వెల్ల గ్రామంలోని వెల్ల లాకులు దగ్గర ఉన్న గుడి పక్కన రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ శంకుస్థాపన చేసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెల్ల గ్రామం నుండి కందుల పాలెం గ్రామం వరకు (వయా వెల్ల సావరం) 94.50 లక్షల రూపాయల అంచనా విలువతో బీటీ రోడ్డు, ద్రాక్షారామ గ్రామం నుండి వెల్ల గ్రామం వరకు (వయా ఆదివారపు పేట) 106.50 లక్షల రూపాయల అంచనా విలువతో బీటీ రోడ్డు, యనమదల గ్రామం నుండి నరసాపురపు పేట వరకు 52.50 లక్షల రూపాయల అంచనా విలువతో బీటీ రోడ్డు మొత్తంగా 253.05 లక్షల రూపాయల ఏపిఎమ్ నిధులతో నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. త్వరలోనే పనులు మొదలుపెట్టి రోడ్డు నిర్మాణ పనులను పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం పంచాయతీరాజ్ విభాగం కార్యనిర్వాహక, ఉపకార్యనిర్వాహక ఇంజనీర్లు ఏసురాజు, భూషణ ప్రసాద్, వెల్ల, కందులపాలెం, ద్రాక్షారామ, యనమదల గ్రామ సర్పంచులు సూరిబాబు, కృష్ణవేణి, అరుణ, వీర వెంకటరమణ, ప్రజాప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నేటి దినపత్రిక
18వ
సూర్య
www.suryaa.com
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా
శనివారం,28 సెప్టెంబర్ 2024



# డివిజన్ పరిధిలో ఖరీఫ్ ధాన్యం కొనుగోలు సాంకేతిక శిక్షణా సదస్సు

- ప్రస్తుత ఖరీఫ్ సీజన్ తాత్కాలిక సేకరణ లక్ష్యం 2.30 లక్షల మెట్రిక్ టన్నులు
- జిల్లా వ్యాప్తంగా 220 రైతు సేవా కేంద్రాల ద్వారా కొనుగోళ్లు
- గత ఖరీఫ్ కంటే క్వింటాల్‌కు రూ.117లు అధిక ధర చెల్లింపు
- జిల్లా కలెక్టర్ అధ్వర్యంలో సమన్వయ శాఖల దిశా నిర్దేశనం
- ఆర్ ఎస్ కె వారీగా గన్ని బ్యాగుల కేటాయింపులు పూర్తి
- శిక్షణాకార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలి
- జాయింట్ కలెక్టర్ ఎస్. చిన్న రాముడు





**ఉమ్మడిగోదావరి జిల్లాల సూర్యబ్యూరో :** ప్రస్తుత 2024-25 ఖరీఫ్ సీజన్లో ధాన్యం కొనుగోలు చేసేందుకు జిల్లా వ్యాప్తంగా 220 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చెయ్యడం జరిగిందని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడుతెలియచేశారు. శుక్రవారం శ్రీవేంకటేశ్వరఆనం కళా కేంద్రంలో రాజమహేంద్రవరం డివిజన్‌పరిధిఖరీఫ్ ధాన్యం కొనుగోలు చేసేందుకు సాంకేతిక శిక్షణా, అవగాహనా సదస్సు కు ముఖ్య అతిథిగా జెసి చిన్న రాముడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ చిన్న రాముడు మాట్లాడుతూ,ధాన్యం కొనుగోలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించడం, సాంకేతిక పరిజ్ఞానాన్ని పూర్తిస్థాయిలోఆకళింపు చేసుకోవాలన్నారు. ధాన్యం సేకరణ సంధర్భంలో విశ్లేషణ,నాణ్యత ప్రమాణాలు విషయములో హేతుబద్ధత పాటించాలన్నారు. ఇందుకు సంబంధించి విధి విధానాలు రూపొందించడం జరిగిందన్నారు. ఇప్పటికే రైతుల వారీగా మిల్లులకు ట్యాగ్ చెయ్యడం జరిగిందన్నారు. ఈ పంట నమోదు చేసినట్లు అందుకు అనుగుణంగా ఈ క్రాప్ బుకింగ్ చేపట్టనున్నట్లు జెసి చిన్న రాముడు తెలిపారు.

తేమ శాతం 17 శాతం మించకుండా చూసుకోవా లన్నారు. అందుకు అరబట్టే ప్రక్రియ విధానాలని సమయానుకూలంగా ఆచరించా లన్నారు. ధాన్యం విశ్లేషణ , నాణ్యత ప్రమాణాలు విషయములో మట్టి ఒక శాతం , గడ్డి - చెత్త ఒక శాతం , చెడిపోయిన రంగుమారిన 5 శాతం , పరిపక్వం, ముడుచుకునే 3 శాతం ఉండవొచ్చు అన్నారు. క్వింటాల్ కు కామన్ వెరైటీ రూ. 2300 , గ్రేడ్ - ఏ వెరైటి రు. 2320ల మద్దతు ధర ప్రభుత్వం ప్రకటించిందని, గత ఏడాది కంటే రూ 117లు అధికంగా పెంచడం జరిగిందన్నారు. గ్రామ స్థాయిలో వ్యవసాయ సహాయకులు, సాంకేతిక సహాయకులు క్షేత్ర స్థాయిలో నిర్వహించాల్సిన బాధ్యత పై శిక్షణా తరగతులను నిర్వహించినట్లు తెలిపారు. రాజమండ్రీ డివిజన్ పరిధిలో 2024-25 ఖరీఫ్ సీజన్లో ధాన్యం కొనుగోలు చేసే క్రమంలో రాజమండ్రీ రూరల్ నియోజకవర్గంలో10,రాజానగరం నియోజకవర్గం లో 43, అనపర్తి నియోజకవర్గంలో 28 ,గోకవరం మండలంలో 13 ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెరసి 94 రైతు సేవా కేంద్రాలలో ఏర్పాటు చేశామన్నారు. రాజమండ్రీ డివిజన్ పరిధిలో ఇందుకోసం 94 మంది టెక్నికల్ సహాయకులు 94 మంది డేటా ఎంట్రీ ఆపరేటర్లను నియమించడం జరిగిందన్నారు. రైతు వారీగా ఆధార్ కార్డు వివరాలతో గ్రామ వ్యవసాయ సహాయకులు క్రాప్ బుకింగ్ , కోత చేపట్టే షెడ్యూలు , బహిరంగ మార్కెట్ లో అమ్మకాలు, ఆర్ ఎస్ కె కేంద్రానికి వొచ్చే ధాన్యం వివరాలు నమోదు చేయాలన్నారు. సాంకేతిక సహాయకులు ఆర్ ఎస్‌కె వారీగా క్రాప్ బుకింగ్, షెడ్యూల్ వివరాలు నమోదు లతో పాటుగా గన్ని బ్యాగులు, లేబర్ , రవాణా వ్యవస్థ కు సంబంధించిన డేటా ఎంట్రీ లని చేపట్టాల్సి ఉంటుందన్నారు. తదుపరి ట్రక్కు షీట్ జనరేట్ చేయాలన్నారు. ప్రతి వాహనానికి జియో ట్యాగ్ వ్యవస్థ ఏర్పాటు చేసి వాహనాల కదలికలను పర్యవేక్షణ చేయాలన్నారు. పౌర సరఫరాల జిల్లా మేనేజర్ టి.రాధిక పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శిక్షణ , అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. జిల్లాలో మొత్తం 220 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రస్తుత ఖరీఫ్ సీజన్ కు సిద్ధం చేసినట్లు తెలిపారు.

అక్టోబర్ చివరి వారంలో ధాన్యం కొనుగోలు,సేకరణకోసం కార్యాచరణ ప్రణాళికను రూపొందించామన్నారు. ఈశిక్షణా, అవగాహన కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి ఆర్ శ్రీరాములు నాయుడు, జిల్లా మేనేజర్ (పౌర సరఫరాల) టి. రాధిక, ఇంచార్జ్ జిల్లాపౌర సరఫరాల అధికారి ఎమ్. నాగంజనేయులు, జిల్లా వ్యవసాయ అధికారి ఎస్ మాధవరావు, ఏ ఎస్ వో జి. త్రినాథ్, మండల స్థాయి అధికారులు, మండల, గ్రామ వ్యవసాయ, పౌర సరఫరాల, రెవెన్యు అధికారులు, సిబ్బంది, ఆర్ ఎస్ కె సాంకేతిక సహాయకులు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక అభివృద్ధిని పెంచడంలో పర్యటక రంగం ముఖ్యపాత్ర



**కాకినాడ, మేజర్ న్యూస్ :** ఆర్థిక అభివృద్ధిని పెంచడంలో పర్యటక రంగం ముఖ్యపాత్ర పోషిస్తుందని, పర్యటక రంగంపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఉద్దేశంతో ప్రతి ఏడాది సెప్టెంబర్ 27న ప్రపంచ పర్యాటక దినోత్సవం నిర్వహించుకుంటున్నామని జిల్లా పర్యాటక శాఖ, సాంస్కృతికశాఖ అధికారి పసుపులేటి పోశయ్య అన్నారు. ప్రపంచ పర్యాటక దినోత్సవం పురస్కరించుకుని శుక్రవారం కాకినాడ లక్ష్మీనారాయణ నగర్ లోని శ్రీ చైతన్య స్కూల్‌లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు వివిధ అంశాల పై పోటీలు నిర్వహించి విజేతలైన బాల బాలికలకు మెమొంటోలు, ప్రసంశాపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా పర్యాటక అధికారి పోసయ్య మాట్లాడుతూ ఆర్థిక అభివృద్ధిని పెంచడంలో పర్యటక రంగం ముఖ్యపాత్ర పోషిస్తుందన్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ఎన్నో పర్యాటక ప్రాంతాలు ఉన్నాయని వాటి చరిత్ర, విశిష్టతలను తెలుసుకోవాలన్నారు. ఈ సందర్భంగా పర్యాటక రంగం యొక్క ఆవశ్యకత ఇతర ఉపయోగాలను జిల్లా పర్యాటక అధికారి పోసయ్య విద్యార్థులకు వివరించారు. ప్రతీ విద్యార్థి తల్లితండ్రులతో పర్యాటక ప్రదేశాలను సందర్శించడమే కాకుండా వాటిని పరిరక్షించవలసిన బాధ్యత ఉందని శ్రీ చైతన్య స్కూల్స్ రీజనల్ ఇంచార్జ్ పి.గోపినాద్, పాఠశాల ప్రిన్సిపాల్ మున్వర్ సుల్తానా పేర్కొన్నారు. కార్యక్రమంలో వయోజన విద్యా శాఖ నోడల్ అధికారి ఎ.వెంకటరావు రెడ్డి, సహాయ ప్రాజెక్ట్ అధికారి వి.త్రిమూర్తులు (పర్యాటకం), గణాంక సహాయకులు వి.సునీల్ ఆనంద్ బాబు, హౌసింగ్ అసిస్టెంట్ మేనేజర్ పి.రాజేష్, అకడమిక్ డీన్ పి.నవీన్, శ్రీ చైతన్య పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటా చెత్త సేకరణ సక్రమంగా నిర్వహించాలి లేకుంటే చర్యలు

- కమిషనర్ భావన



**కాకినాడ, మేజర్ న్యూస్ :** కాకినాడ నగరంలో ఇంటింటా చెత్త సేకరణ సక్రమంగా నిర్వహించాలని నగరపాలక కమిషనర్ భావన పారిశుధ్య నిర్వహణ అధికారులు, సిబ్బందికి సూచించారు. అలాగే నగర ప్రజలు కూడా తడి, పొడి చెత్తలను వేరువేరుగా అందజేసి కాకినాడ నగరం స్వచ్ఛంగా ఉండేందుకు సహకరించాలని ఆమె కోరారు. శుక్రవారం ఉదయం కాకినాడ నగరంలో 42వ డివిజన్ రవిచంద్ర హాస్పిటల్ పరిసర ప్రాంతంలో, 41వ డివిజన్లోని గాంధీనగర్ చాగంటి వారి వీధిలో పారిశుధ్య నిర్వహణ పనులను కమిషనర్ తనిఖీ చేశారు. ఇంటింటికి చెత్త సేకరణ ఎలా జరుగుతుందన్నది పరిశీలించారు. చెత్త సేకరణ సక్రమంగా నిర్వహించాలని ఈ సందర్భంగా సిబ్బందికి సూచించారు. లేకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. స్థానికులతోనూ కమిషనర్ మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పారిశుధ్య నిర్వహణకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శానిటరీ సూపర్వైజర్ రాంబాబు, పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

# వెంకన్న ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యాల కల్పనకు కృషి

- ఎమ్మెల్యే బండారు





**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వరస్వామివారి ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యాలు కల్పనకు కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ అన్నారు. అధికారులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం వాడపల్లి గ్రామంలో 40 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మిస్తున్న సిమెంట్ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్టోబర్ 21 నుండి 29 వరకు జరగబోయే స్వామి వారి బ్రహ్మోత్సవాలు జయప్రదం చేయాలని కోరారు. త్వరలో వకుల మాత అన్నదాన భవనం నిర్మాణానికి చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. సౌకర్యాల కల్పనకు రూపొందించిన మాస్టర్ ప్లాన్ అమలకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. బొబ్బర్లంక వద్ద సీఎంఆర్ వారి ద్వారా రూ. 55 లక్షలతో వెంకటేశ్వర స్వామి ముఖద్వారాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. భక్తుల సౌకర్యార్థం మొబైల్ టాయిలెట్స్ ఉచిత బస్సు సౌకర్యం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే నియోజకవర్గంలో అభివృద్ధికి బాటలు పడ్డాయని, భవిష్యత్తులో పూర్తి స్థాయిలో అభివృద్ధి పనులు చేపడతామని చెప్పారు. అనంతరం అన్నదాన సత్రాన్ని సందర్శించి భక్తులను వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు ముదునూరి వెంకటరాజు, డిప్యూటీ కమిషనర్ చక్రధర్ రావు, వాడపల్లి దేవస్థానం మాజీ చైర్మన్ కరుటూరి నరసింహారావు, లొల్ల సర్పంచ్ కాయల జగన్నాధం, ఏరుబండి రాజు, ఏపుగంటి వెంకన్న, అల్లు వెంకటరమణ, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## బిఓఎం హౌసింగ్ ఫైనాన్స్ శాఖ ప్రారంభం



**కాకినాడ, మేజర్ న్యూస్ :** బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర ఆధ్వర్యంలోని కాకినాడ రామారావుపేటలో హౌసింగ్ ఫైనాన్స్ శాఖను ప్రారంభించారు. ఈ శాఖను క్రెడై కాకినాడ బ్రాంచ్ అధ్యక్షుడు కె.విజయ రామకృష్ణ ప్రారంభించారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాకినాడలో ఇంటి ఇంటి నిర్మాణాలకు బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర ఆధ్వర్యంలో ఈ బ్రాంచ్ రుణాలకు వినియోగించుకోవాలని కోరారు. జోనల్ మేనేజర్ అరుణ్ వైద్యనాథ్ మాట్లాడుతూ తమ బ్యాంకు ప్రారంభించి 90 ఏళ్ళు పూర్తయిందని 91లో అడుగు పెట్టిన సందర్భంగా కాకినాడలో ఇదే తొలి బ్రాంచ్ ప్రారంభమని చెప్పారు. కాకినాడ ప్రజలు ఇంటి రుణాలకు ఉపయోగించాలని కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ బి.వెంకటేష్, క్రెడై సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మన ఊరు ఫౌండేషన్‌కు ప్రతిఒక్కరు సహాయ సహకారాలు అందించాలి



కాకినాడ, మేజర్ న్యూస్ : కాకినాడ నగరాన్ని కాలుష్యరహిత నగరంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్న మన ఊరు ఫౌండేషన్ కు ప్రతి ఒక్కరు తమ సహాయ సహకారాలు అందించాలని శ్రీబాలాత్రిపురసుందరి అమ్మవారి ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ గ్రంధి బాబ్జి పిలుపునిచ్చారు. కాకినాడ నగరపాలక సంస్థ 50వ డివిజన్ పరిధి నాగవనంలోగల మన ఊరు ఫౌండేషన్ కార్యాలయంలో ఎకో ఫ్రెండ్లీ వినాయక కాంటెస్ట్ విజేతల బహుమతి ప్రదానోత్సవం జరిగింది. కార్యక్రమానికి మన ఊరు ఫౌండేషన్ ఫౌండర్ విద్యాసాగర్ అద్యక్షత వహించగా శ్రీబాలాత్రిపురసుందరి అమ్మవారి ఆలయం ధర్మకర్తల మండలి చైర్మన్ గ్రంధి బాబ్జీ ముఖ్యఅతిధిగాను రోటరీ క్లబ్ పాస్ట్ గవర్నర్ వీరభద్రారెడ్డి విశిష్ట అతిధిగా పాల్గొన్నారు. తొలుత మన ఊరు ఫౌండేషన్ తరపున నిర్వహించిన ఎకో ఫ్రెండ్లీ గణపతి కాంటెస్ట్ విజేతలను మన ఊరు ఫౌండేషన్ ఫౌండర్ విద్యాసాగర్ ప్రకటించారు. హరీష్ స్పోర్ట్స్ వద్ద ఏర్పాటు చేసిన 7 అడుగుల మట్టి విగ్రహం మొదటి బహుమతి సాధించగా, ఇంద్రపాలెంలో గీసాల శ్రీను ఏర్పాటు చేసిన 4 అడుగుల మట్టి విగ్రహం రెండవ బహుమతి గెలుచుకున్నాయని తెలిపారు ఈసందర్భంగా అతిధులు గ్రంధి బాబ్జీ, వీరభద్రారెడ్డి లు తలాటం హరీష్, గీసాల శ్రీనులకు సాలువా కప్ప జ్ఞాపికను బహుకరించారు. అనంతరం తలాటం హరీష్ మాట్లాడుతూ గత 38 సంవత్సరాలుగా మట్టి గణపతితో ఉత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. అతిథులు గ్రంధి బాబ్జీ, వీరభద్రారెడ్డి, విద్యాసాగర్ లు మాట్లాడుతూ కాకినాడ నగరాన్ని కాలుష్యరహిత నగరంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్న మనఊరు ఫౌండేషన్‌కు ప్రతి ఒక్కరు తమ వంతు సహయ సహకారాలు అందించాలన్నారు. అతిధులు నగర గణేష్ ఉత్సవ సమితి గౌరవ అధ్యక్షులు దూసర్లపూడి రమణరాజు, వీరభద్రారెడ్డిలను ముఖ్య అతిథి గ్రంధి బాబ్జీ సాలువా కప్పి సత్కరించారు. ముఖ్యఅతిథి శ్రీ గ్రంధి బాబ్జీని మన ఊరు ఫౌండేషన్ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో జె.ఎన్.టి.యు.కె. ఎంబీఏ డైరెక్టర్ కృష్ణ మోహన్, ప్రొఫెసర్ అలపాటి శ్రీనివాస్, రిటైర్డ్ ప్రొఫెసర్ అబ్బాయి, జి.కె.శ్రీనివాస్, సూర్య, అనుపమ, శేఖర్ పాల్గొన్నారు.

# సకాలంలో విద్యుత్‌శాఖ సిబ్బంది సేవలు - తప్పిన ప్రమాదం



కాకినాడ,మేజర్‌న్యూస్: భారీ వర్షంలోను విద్యుత్ సరఫరాను పునరుద్ధరిం చడంలో ఆంధ్రప్రదేశ్ విద్యుత్ శాఖ కాకినాడ డి-3 సిబ్బంది ఎంతో శ్రమపడ్డారు. శుక్రవారం కురిసిన భారీ వర్షాలకు చెట్టుకొమ్మ తెగి విద్యుత్ తీగ మీద పడి తెగిపోవడంతో ఆప్రాంతంలో భయానక వాతావరణం నెలకొంది. తుంగమణి విద్యుత్‌శాఖ కార్యలయానికి సెల్‌ఫోన్ ద్వారా విద్యుత్ తీగ తెగిన విషయాన్ని తెలియపరిచారు. ఏమాత్రం ఆలస్యం చేయకుండా ఈ విషయాన్ని సంబదిత అధికారులకు, సిబ్బందికి తెలియపరచడంతో, సిబ్బంది హుటాహుటిన భారీ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా సంఘటనా స్థలానికి చేరుకుని విద్యుత్ సరఫరా పునరుద్ధరించడంలో సుమారు రెండు గంటల పాటు శ్రమించారు. ముందు జాగ్రత్త చర్యలో భాగంగా ఆ ప్రాంతంలో విద్యుత్ సరఫరాను నిలిపివేయడంతో భారీ ప్రమాదం నుండి ప్రజల ప్రాణాలను రక్షించడమే కాక పశువులను సైతం కాపాడారు. కొత్తపల్లి దుర్గారావు మరియు శ్రీరామ్‌కుమార్ లు ఎంతో శ్రమ పడ్డారు. ఇటువంటి సమయంలో విద్యుత్తును పునరుద్ధరించడానికి అవసరమైన చర్యలు ఉన్నంతవరకు ఎప్పటికప్పుడు తీసుకోవాల్సిందిగా డివిజనల్ ఇంజనీర్ ఉదయభాస్కర్, మరియు అసిస్టెంట్ ఇంజనీర్ సునీల్ కుమార్ నేత్రుత్వంలో విద్యుత్ అధికారులు తమకు ఆదేశాలు ఇచ్చారని, వాటిని దృష్టిలో పెట్టుకొని ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడ్డమే తమ కర్తవ్యమన్నారు. వైరు తెగినప్పుడు భారీవర్షం కారణంగా ఏ విధమైన జనసంచారం లేకపోవడం వల్ల పెను ప్రమాదం తప్పిందని, స్థానికులు తీసుకున్న భద్రతాపరమైన చర్యలే యిందుకు కారణమని విద్యుత్ శాఖ సిబ్బంది అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. అంతటి వర్షంలోనూ చెట్లకొమ్మలను నరికి విద్యుత్ సరఫరా ను యధాస్థితికి తీసుకురావడంతో ప్రజలు హర్షాన్ని వ్యక్తం చేసారు.

# కోకనాడ చాంబర్ చైర్మన్‌గా బాబు ఎన్నిక



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** 156 ఏళ్ల చరిత్ర కలిగినది కోకనాడ చాంబర్ కామర్స్ అధ్యక్షుడిగా వి.వి. రాఘవులు (బాబు) ఎన్నికయ్యారు. గురువారం రాత్రి పోర్టు రోడ్డులో ఉన్న కోకనాడ చాంబర్ కార్యాలయంలో 2024-25 సంవత్సరానికి సంబంధించి కార్యవర్గ ఎన్నిక జరిగింది. ఈ ఎన్నికలో బాబు ఐదవ సారి తిరిగి చైర్మన్గా ఎన్నికవ్వగ మిగిలిన 8 మంది సభ్యులను ఎన్నుకున్నారు. బాబు చైర్మన్గా సభ్యులుగా ఏకే విశ్వనాథం, ఏవీ రంగారావు, గాదం మహేష్, పి.వి. రావు, దంటు భాస్కర్, ఎమ్మెస్ కుమార్, శ్రీరాం భగవతి, సి.నరసింహారావులు ఎన్నికయ్యారు. అంతకుముందు 2023- 24 వార్షిక సంవత్సరానికి సంబంధించి జమ, ఖర్చులు ఆడిట్ వివరాలు సమావేశం దృష్టికి తీసుకురాగా వాటిని ఆమోదించారు. అలాగే కాకినాడ పోర్టులో జరిగే ఎగుమతి దిగుమతుల గురించి సభ్యులు అడిగిన సందేహాలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ బాబు మాట్లాడుతూ కాకినాడ పోర్టు సుదీర్ఘమైన చరిత్ర కలిగినదని ఆ ప్రతిష్టను కాపాడేందుకు తన వంతు కృషి చేస్తానని బాబు చెప్పారు. అనంతరం బాబును పుష్పగుచ్ఛాలిచ్చి పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో చాంబర్ కార్యదర్శి మంగయ్య పంతులు పరసా సిబ్బంది కే.ఎస్.ఆర్. ఫణి, వి.ప్రసాద్, సి.హెచ్. సుబ్బారావు, బి.విశ్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# చిత్తశుద్ధి ఉంటే సిటింగ్ జడ్జితో విచారణ చేయించండి

- మాజీ ఎంపీ వంగా గీత



**గొల్లప్రోలు, మేజర్ న్యూస్ :** తిరుమల తిరుపతి దేవస్థానంలో అపవిత్రత చోటు చేస్తుందని పవిత్రమైన శ్రీవారు లడ్డులో కల్తీ నెయ్యి వినియోగించారని వచ్చిన ఆరోపణలు దేశవ్యాప్తంగా చంచలనం సృష్టించాయి. అలాగే కూటమి ప్రభుత్వం నుండి నాయకులు, కార్యకర్తలు ధర్నాలు నిరసనలు చేస్తున్నారు. దీనిపై స్పందించిన కాకినాడ మాజీ పార్లమెంటు సభ్యురాలు, పిఠాపురం వైఎస్ఆర్ పార్టీ ఇంచార్జ్ వంగా గీతా విశ్వనాథం హాట్ కామెంట్ చేశారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో తిరుమల తిరుపతి దేవస్థానం లడ్డు ప్రసాదాల తయారీలో కల్తీ నెయ్యి వాడకం జరిగింది అంటున్నారు, భగవంతుడు ఏ మతానికైనా ఏ కులానికి అయినా ఒకటే భగవంతుని విషయంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం తప్పు చేయలేదని మాజీ ఎంపీ గీత అన్నారు.

వైసీపీ ప్రభుత్వం తిరుమల ప్రతిష్టను దిగదర్చే విధంగా లడ్డు ప్రసాదాలలో కల్తీ నెయ్యి వాడినట్లుగా ఆరోపిస్తున్న కూటమి నేతలు సిబిఐతో గాని సిటింగ్ జడ్జితో గాని విచారణ చేయించి ఆధారాలు చూపించాలని అన్నారు. కూటమి ప్రభుత్వం నేతలు మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రతిష్టను దిగదర్చేందుకు రాజకీయ బురద జలుతున్నారని మాజీ ఎంపీ గీత ఆ పార్టీ కార్యాలయంలో శుక్రవారం మీడియాకు ఒక ప్రకటనవిడుదల చేశారు.

# దసరా ఉత్సవాల కరపత్ర ఆవిష్కరణ



అంబాజీపేట,మేజర్ న్యూస్ : దేవి శర్మనవరాత్రులను పురస్కరించుకుని వచ్చే నెల 3వ తేదీ నుంచి జరిగే దసరా మహోత్సవాలను భక్తుల సహకారంతో ఘనంగా నిర్వహిద్దామని ఆలయ కమిటీ సభ్యులు పేర్కొన్నారు. అంబాజీపేట పశువుల మార్కెట్ వద్ద ఉన్న శ్రీ విజయదుర్గ అమ్మవారి దసరా మహోత్సవ కరపత్రాలను శుక్రవారం ఆలయ ప్రాంగణంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు చంద్రమౌళీ కామేశ్వరశర్మ, కమిటీ నిర్వాహకులు సూదాబత్తుల రవి, వంగా సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ జిల్లా అధ్యక్షుడిగా కన్నబాబు



కాకినాడ, మేజర్ న్యూస్ ప్రతినిధి : కాకినాడ జిల్లా వైసీపీ అధ్యక్షుడిగా కురసాల కన్నబాబు మరోసారి ఎన్నికయ్యారు. వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా నేతలతో సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో కాకినాడ జిల్లా అధ్యక్షునిగా తిరిగి మాజీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి కన్నబాబును నియమించారు. అదేవిధంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షుడిగా మాజీమంత్రి పినిపే విశ్వరూప్ ను నియమించారు. కన్నబాబుకు పలువురు నేతలు అభినందనలు తెలిపారు. మూడుసార్లు ఆయన వరుసగా జిల్లా పార్టీ అధ్యక్షునిగా ఎన్నుకవడం పట్ల వైసిపి నాయకులు హర్షం వ్యక్తం చేశారు. తిరిగి కాకినాడ జిల్లాలో వైసీపీకి పూర్వవైభవం తెచ్చేందుకు కన్నబాబుతో కలిసి పనిచేస్తామని పార్టీ నాయకులు ప్రకటించారు.

# సంక్షేమంతోపాటు అభివృద్ధి



**- వంద రోజుల్లోనే ప్రగతిని సాధించిన కూటమి ప్రభుత్వం**

**- ప్రజావేదిక కార్యక్రమంలో వనమాడి కొండబాబు**

**కాకినాడ, మేజర్ న్యూస్ :** సంక్షేమ పథకాలు అమలు చేస్తూ అభివృద్ధిని కొనసాగిస్తూ వంద రోజుల్లోనే కూటమి ప్రభుత్వం ప్రగతిని సాధించిందని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు. ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కొండయ్యపాలెం నందు 41,43,44,45,46 సంబంధించి ప్రజా వేదిక కార్యక్రమాలు నిర్వహించి కూటమి ప్రభుత్వం చేస్తున్న ప్రగతిని స్థానిక ప్రజలకు వివరించారు. కాకినాడ నగరంలో ప్రజలకు అందించు పలు శాఖల పనితీరుపై డిప్యూటీ కమిషనర్ మనోహర్, మండల రెవెన్యూ అధికారి జితేంద్ర, టూ టౌన్ సర్కిల్ స్పెక్టర్ అప్పలనాయుడు, హౌసింగ్ డీఈ సత్యనారాయణ, హెల్త్ ఆఫీసర్ పృథ్వి చరణ్, టిపిఆర్ఓ శైలజ, తదితరులు ప్రసంగించారు.

ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం అధికారం చేపట్టి 100 రోజుల్లోనే అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ అభివృద్ధిని సాగిస్తూ



ప్రగతిని సాధించిందని, మెగా డిఎస్సీ నియామకం, అన్న కాంటీన్ల పునర్ధరిన, పించన్ల పెంపు, లాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, 1వ తేదీనే పించన్లు మరియు ఉద్యోగులకు జీతాలు అందించి, వరద బాధిత కుటుంబాలు ఆదుకోవడం జరిగిందని రాబోయే దీపావళికి ఉచిత గాస్ బండ పథకాన్ని అమలు చేయడం జరుగుతుందని, మన భూముల ఆక్రమించే బకాసురులు ఏ క్షణాన దాడి చేస్తారో అనే భయం నుంచి ప్రజలను రక్షించేందుకు దుష్ట ల్యాండ్ టైటిలింగ్ చట్టం ను కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రోజునే రద్దు చేసిందిని, ఇప్పుడు ప్రజల భూములు సురక్షితంగా ఉన్నాయిని, అలాగే సామాజిక భద్రతా పింఛన్లను రూ.4000కు పెంచడం చారిత్రాత్మక నిర్ణయమని వితంతువులు, వృద్ధులు, ఒంటరి మహిళలు, చేనేత కార్మికులు, కల్లు గీత కార్మికులు, మత్స్యకారులు, చర్మకారులు, డప్పు కళాకారులు, హిజ్రాలు, హెచ్ఐవీ బాధితులు, కళాకారులు తదితర వర్గాలకు ఇస్తున్న రూ.3000 పింఛన్ ను రూ.4 వేలు చేసారు, దివ్యాంగుల పింఛన్ ను రూ.3 వేల నుంచి రూ.6 వేలకు పెంచారని, అలాగే, కిడ్నీ, కాలేయం, గుండె మార్పిడి చేయించుకున్న వారికి, డయాలసిస్ స్టేజ్కు ముందున్న కిడ్నీ రోగులకు ఇస్తున్న రూ. 5 వేల పింఛన్ ను రూ. 10 వేలుకు పెంచి అందించడం జరుగుతుందిని, నిరుపేదకు పట్టెడన్నం పెట్టిన నాడే దేశానికి నిజమైన స్వాతంత్ర్యం అని తెలిపిన అన్న ఎన్టీఆర్ ఆశయాల బాటలో రాష్ట్ర వ్యాప్తంగా అన్న క్యాంటీన్లను ప్రారంభించారని, జగన్ రెడ్డి పాలనలో ఊరూరా వ్యాప్తి చెందిన గంజాయి, డ్రగ్స్ నియంత్రణకు యాంటీ నార్కోటిక్ టాస్క్ ఫోర్స్ ను ఏర్పాటు చేసి గంజాయి, డ్రగ్స్, మాదపద్రవ్యాలు లేని రాష్ట్రంగా ఆంధ్ర రాష్ట్రాన్ని తయారుచేసి యువత భవిష్యత్తును ఆదుకోవడం జరుగుతుందని తెలిపారు.


ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ సుంకర పావని తిరుమల కుమార్, డాక్టర్ కొండమూరి సత్యనారాయణ, సంగిశెట్టి అశోక్, గుమ్మల వెంకటేశ్వరరావు, పిన్నమ్మరెడ్డి బుజ్జి, బొల్లోజు ఉమా మహేశ్వరరావు, నీలకాయల సన్నీ కిరణ్, జొన్నాడ వెంకటరమణ, కలిదిండి సురేష్, అంకంరెడ్డి రామా నాయుడు, భగవాన్, కేలంగి ప్రసాద్, ఇమ్మిడిశెట్టి వెంకటరమణ, సతీష్, రాణా, సత్తిబాబు, ముదే రాజబాబు, సుంకర శ్రీను, బెంజిమన్ తదితరులు పాల్గొన్నారు.

## జడ్డంగి పిహెచ్‌సిని తనిఖీ చేసిన స్పెషల్ అధికారి జాన్ రాజు



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** మండలంలోని జడ్డంగి పిహెచ్‌సిని మండల స్పెషల్ అధికారి జాన్ రాజు శుక్రవారం ఆకస్మికుంగా తనిఖీ చేశారు. వార్డ్‌లో పేషెంట్ సౌకర్యాలు పరిశీలించి, ఓపి వివరాలు వైద్యులను అడిగి తెలుసుకున్నారు. హాస్పిటల్‌కి వచ్చిన ప్రతి పేషెంట్‌కు సకాలంలో వైద్య సేవలు అందించాలని వైద్యు లను ఆదేశించారు. పేషెంట్లకు ఇచ్చే మందులను పరిశీలించారు. అలానే జడ్డంగి సచివాలయం,రాజవొమ్మంగి అంగన్వాడి సెంట ర్లను తనిఖీ చేశారు.సిడిపిఓ దేవమణి,వైద్య అధికారి యామిని ప్రియ, ఫార్మసిస్ట్ అర్జున్ కుమార్, అంగన్వాడి వర్కర్ వెంకటలక్ష్మి సిబ్బంది ఉన్నారు.

## సీఎం సహాయనిధికి లక్ష విరాళం



**కొత్తపేట, మేజర్ న్యూస్ :** ఇటీవలే కురిసిన వర్షాలకు వరదలతో నష్టపోయిన బాధితులకు సాయంగా మండలంలోని వాడపాలెం గ్రామానికి చెందిన జనసేన అధ్యక్షుడు,శ్రీ లక్ష్మీ కేబుల్ అధినేత బండారు నరసింహమూర్తి(అబ్బులు),సాధనాల శివాజీ లు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ను అమరావతి ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి సీఎం సహాయ నిధికి రూ.లక్ష విరాళాన్ని చెక్కు రూపంలో శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వీరిని అభినందించారు. ఈ కార్యక్రమంలో పచ్చిపులుసు గుప్తా,బండారు పెద్ద నాగన్న పాల్గొన్నారు.

## మన ఇల్లు మన గౌరవంపై సమీక్ష సమావేశం



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** మన ఇల్లు మన గౌరవం అనే కార్యక్రమంపై శుక్రవారం అధికారులతో మండల స్పెషల్ అధికారి సమీక్ష సమావేశం నిర్వహించారు స్థానిక మండల పరిషత్ సమావేశపు హాలు నందుఎంపీడీవో అధ్యక్షతనపంచాయతీ స్పెషల్ అధికారులుహౌసింగ్ ఏఈ,వర్క్ ఇన్స్పెక్టర్, ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు సమీక్ష సమావేశం నిర్వహించడమైనది.పీఎం వై గ్రామీణ్ 2016-17 నుండి 2021 -22వ సంవత్సరం వరకు మంజూరైన ఇల్లు వివిధ దశల్లో ఉన్నాయని వీటిఅన్నిటిని 2025 మార్చి 31నాటికి పూర్తి చేయవలసిందిగా స్పెషల్ అధికారి జాన్ రాజు ఆదేశించారు. ఈ మేరకు ఈ నెల 28న లబ్ధిదారులకి అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.

## బదిలీపై వెళ్తున్న ఫారెస్ట్ అధికారులకు ఘన సన్మానం



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** అల్లూరు జిల్లాలోని అడ్డతీగల సబ్ డివిజినల్ నుండి, రాజవొమ్మంగి ఫారెస్ట్ రేంజ్ నుండి బదిలీపై వెళుతున్న ఇరువులు ఉన్నత అధికారులకు, ఒక రైటర్ కు రాజవొమ్మంగి ఫారెస్ట్ అధికారులు శుక్రవారం ఘనంగా సత్కరించారు. అడ్డతీగల నుండి రాజమహేంద్రవరం ఫారెస్ట్ అకాడమీ కిబదిలీపై వెళ్తున్నసబ్ డి ఎఫ్ఓ శ్రీరామారావు, రాజవొమ్మంగి ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ గా సుమారు 5 ఏళ్లపాటు విధులు నిర్వహించి సాధారణ బదిలీ పై చింతూరు వెళుతున్న మడకం అబ్బాయి దొర, ఫారెస్ట్ రైటర్ గా సుదీర్ఘ కాలంపాటు సేవలు అందించిన మధుశేఖర్ రాజమహేంద్రవరం బదిలీ పై వెళ్తున్నారు. వీరిని స్థానిక రేంజ్ కార్యాలయం వద్ద రాజవొమ్మంగిసెక్షన్ ఆఫీసర్ రాము ఆధ్వర్యంలో ఫారెస్ట్ అధికారులు దుశాలువాలతో ఘనంగా సత్కరించి పుష్పగుచ్చాలు అందజేసి వీరి సేవలను కొనియాడారు. ఎఫ్ ఎస్ వో లు సుబ్బలక్ష్మి, శిల్పా, ఎఫ్ బి ఓలు, బేస్ క్యాంప్ సిబ్బంది ఉన్నారు.

## జాబ్ మేళాను ప్రారంభించిన ఎంపీ, ఎమ్మెల్యే

**పి.గన్నవరం,మేజర్‌న్యూస్ :** పి.గన్నవరంలోని గ్రేస్ డిగ్రీ కళాశాల వద్ద నిర్వహించిన రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ, ఎంప్లాయిమెంట్, సీడాప్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జాబ్ మేళాను అమలాపురం ఎంపీ గంటి హరీష్ మాధుర్, ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్డీయే కూటమి ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. నిరుద్యోగ సమస్య పరిష్కారం కోసం ప్రభుత్వం జాబ్ మేళాలను నిర్వహిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మన్ నామన రాంబాబు, ఎంపీపీ గనిశెట్టి నాగలక్ష్మి, సర్పంచ్ బొండాడ నాగమణి, జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు శిరిగినీడి వెంకటేశ్వరరావు, కార్యదర్శి వాసంశెట్టి కుమార్, గ్రేస్ డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ చరణ్, పిన్సిపల్ పివిఆర్ నాయుడు, స్థానిక నాయకులు దాసరి వీర వెంకట సత్యనారాయణ, యర్రంశెట్టి సాయిబాబు, తొలేటి సత్తిబాబు, ఆదిమూలం సూరయ్య కాపు, పులపర్తి చిన వెంకటలక్ష్మి, పల్లి మోషే, పప్పుల సాయిబాబు, షేక్ దొరబాబు, జెఎస్ఆర్, మొల్లేటి శ్రీనివాస్, కొమ్ముల జంగమయ్య, కంకిపాటి నరసింహారావు, తుందూరి బుజ్జి, పాల్గొన్నారు.

## సూర్య దేవాలయంలో సామూహిక కుంకుమార్చనలు



**పెదపూడి, మేజర్ న్యూస్ :** యావత్ భారతదేశంలోనే శ్రీవైష్ణవ సంప్రదాయ పద్ధతిలో పూజలందుకునే ఏకైక సూర్య దేవాలయంగా పేరుగాంచిన పెదపూడి మండలం గొల్లల మామిడాడలోని శ్రీ ఉషా,పద్మిని,ఛాయా, సౌజ్ఞ సమేత శ్రీ సూర్యనారాయణ స్వామి ఆలయంలో సామూహిక కుంకుమార్చనలు అత్యంత వైభవంగా జరిగాయి. స్వామి వారి ద్వాదశ సప్తాహ వార్షిక మహోత్సవాల్లో భాగంగా దీపారాధన మహోత్సవము అనంతరము మహిళలచే సామూహిక కుంకుమార్చనలు ఆలయ ప్రధాన అర్చకులు రేజేటి వెంకట నరసింహచార్యులు వేదమంత్రాలతో నిర్వహించారు. తొలుత మహిళలచే ఆలయ ప్రదక్షిణ గావించి ధ్వజస్తంభం వద్ద హరినామ స్మరణల మధ్య దీపారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం మహిళలచే స్వామి, అమ్మ వార్లకు సహస్ర కుంకుమార్చన మహిళలచే నిర్వహించారు ఈ సందర్భంగా సప్తాహ కమిటీ కన్వీనర్ నల్లమిల్లి సుబ్రహ్మణ్యేశ్వర రెడ్డి మాట్లాడుతూ 12 సంవత్సరాల నుండి నిర్విఘ్నముగా స్వామివారి దివ్య సన్నిధిలో సప్తాహ మహోత్సవాలను వైభవంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరు వెంకటరెడ్డి, మేడపాటి సాయిబాబా రెడ్డి, మధు ప్రసాద్ రెడ్డి, గుండా బత్తుల శ్రీనివాస్, యువ రాజారెడ్డి, చత్రపతి శివాజీ, శ్రీ బాలాజీ బాల భక్త భజన బృందం, మహిళలు పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలో కూడా రాణించాలి-ఎమ్మెల్యే

**పి.గన్నవరం, మేజర్ న్యూస్ :** విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలో కూడా రాణించాలని పి.గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ అన్నారు. ఆయన పి. గన్నవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద శుక్రవారం నియోజకవర్గ స్థాయిలో నిర్వహించిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రీడ పోటీలలో చురుగ్గా పాల్గొని పి. గన్నవరం నియోజకవర్గాన్ని ప్రథమ స్థానంలో నిలపాలని అన్నారు. నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో క్రీడా ప్రాంగణాల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మన్ నామన రాంబాబు, ఎంపీపీ గనిశెట్టి నాగలక్ష్మి, సర్పంచ్ బొండాడ నాగమణి, జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు శిరిగినీడి వెంకటేశ్వరరావు, కార్యదర్శి వాసంశెట్టి కుమార్, స్కూల్ ఎస్ఎంసి చైర్మన్ నల్లా దుర్గారావు, పాఠశాల హెచ్ఎం ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## ఏలేశ్వరంలో ఇది మంచి ప్రభుత్వం..



**ఏలేశ్వరం,మేజర్‌న్యూస్ :** ఇది మంచి ప్రభుత్వం పేరిట నిర్వహిస్తున్న సమావేశాలలో భాగంగా శుక్రవారం ఏలేశ్వరం నగర పంచాయతీ ఎనిమిదవ వార్డ్‌లో నిర్వహించిన ప్రజా వేదిక కార్యక్రమంలో ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజా పాల్గొన్నారు. ముందుగా "ఇది మంచి ప్రభుత్వం" పోస్టర్, స్టిక్కర్ లను ఆవిష్కరించిన అనంతరం ఎన్డీయే కూటమి ప్రభుత్వవంద రోజుల పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి ఎమ్మెల్యే ప్రజలకు వివరించడం జరిగింది. ఆమె నగర పంచాయతీ వార్డ్‌లలో గల సమస్యలు అడిగి తెలుసుకొనివారినుండి వినతి పత్రాలు స్వీకరిం చారు . త్వరలోనే వాటన్నింటినీ పరిష్కరిస్తానని వారికి ఆమె హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు దాసరి సత్యనారాయణ, మండల ఎన్డీయే కూటమి శ్రేణులు,మండల అధికారులు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# డిప్యూటీ కమిషనర్ బాధ్యతల స్వీకరణ



కాకినాడ, మేజర్ న్యూస్ ప్రతినిధి : దేవాదాయ శాఖ కాకినాడ జోన్ డిప్యూటీ కమిషనర్‌గా డి.ఎల్.వి. రమేష్ బాబు శనివారం బాధ్యతలు స్వీకరించారు. కాకినాడ ధార్మిక భవన్ లోని డి సి కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. ఉమ్మడి గోదావరి, కృష్ణా జిల్లాలలోని ఏడు నూతన జిల్లాలు ఆయన పరిధిలోకి వస్తాయి. కాకినాడ డిప్యూటీ కమిషనర్‌గా పనిచేస్తున్న మేడేపల్లి విజయరాజును కర్నూలు జిల్లా ఉరవకొండ నరసింహ ఈరన్న టెంపుల్ డిప్యూటీ కమిషనర్, ఈఓగా బదిలీ చేశారు. ఆయన స్థానంలో శ్రీకాకుళం జిల్లా అరసవిల్లి శ్రీసూర్యనారాయణ మూర్తి దేవస్థానం ఈఓ, డిప్యూటీ కమిషనర్‌గా పనిచేస్తున్న రమేష్ బాబును నియమించారు. శనివారం మంచి రోజు కావడంతో ఆయన బాధ్యతలు స్వీకరించారు. గతంలో రెండు సంవత్సరాల పాటు ఆయన ఇన్చార్జి డిసి గా కూడా పనిచేశారు. అదేవిధంగా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అసిస్టెంట్ కమిషనర్‌గా, అన్నవరం దేవస్థానం సహాయ కమిషనర్ డిప్యూటీ ఈఓ గా కూడా పనిచేసిన అనుభవం ఉంది. అంతర్వేది లక్ష్మీనరసింహస్వామివారి కల్యాణోత్సవాలకు వరుసగా ఆరు సంవత్సరాలు సిఎఫ్ఓగా పనిచేసి రికార్డు సృష్టించారు. సాధారణ బదిలీల్లో భాగంగా రమేష్ బాబును కాకినాడలో నియమించారు. ఈ నేపథ్యంలో బాధ్యతలు స్వీకరించిన రమేష్ బాబును పలువురు అసిస్టెంట్ కమిషనర్లు, ఈఓ లు, ఇన్స్పెక్టర్లు కలసి అభినందించారు. సహాయ కమిషనర్లు విజయలక్ష్మి, అల్లు భవాని, రామమోహనరావు, జిల్లా ఎండోమెంట్ ఆఫీసర్ కాళ్లకూరి నాగేశ్వరరావు, ఈఓ లు మాచిరాజు లక్ష్మీనారాయణ, ఎం.మురళి వీరభద్రరావు, కాళ్లకూరి సుబ్రహ్మణ్యం, ఉండవల్లి వీర్రాజు చౌదరి, టీవీ సూర్యనారాయణ, బొక్కా వెంకటేశ్వరరావు, వడ్డాది సత్తిబాబు, కే.తిరుమల రవితేజ, డి.శ్రీనివాసరావు, ఇన్స్పెక్టర్ లు బాలాజీ, గుర్రం ప్రసాద్, వడ్డి ఫణీంద్ర కుమార్, దేగల సతీష్ కుమార్ తదితరులు మర్యాదపూర్వకంగా కలిశారు. అంతకుముందు ఆయన కాకినాడ శ్రీ బాలా త్రిపుర సుందరి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ బాబు మాట్లాడుతూ మూడు జిల్లాల పరిధిలో 250 దేవి ఆలయాలలో నవరాత్రి ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విజయవాడ కనకదుర్గా దేవి ఆలయం కూడా తన పరిధిలో ఉందని తనకు కూడా అక్కడ విధులు కేటాయించారు అని తెలిపారు. ఆ ఆలయాన్ని సమన్వయం చేసుకుంటూ మూడు జిల్లాల్లో నవరాత్రులు వైభవంగా నిర్వహించేలా చర్యలు తీసుకుంటానని తెలిపారు.

# కొత్త అధికారులు విధుల్లో చేరారు







కాకినాడ, మేజర్ న్యూస్ ప్రతినిధి : రాష్ట్ర ప్రభుత్వ బదిలీలు పూర్తయ్యాయి. బదిలీ అయినవారు కొత్త స్థానాల్లో చేరుతున్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రజా పరిషత్ సీఈఓగా విజయనగరంలో పనిచేస్తున్న పంచాయతీరాజ్ కు చెందిన డివిజనల్ డెవలప్మెంట్ ఆఫీసర్ లక్ష్మణరావు ను నియమించారు. ఆయన కాకినాడ బాలా త్రిపుర సుందరి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి విధుల్లో చేరారు. ఇన్చార్జి సీఈఓ నారాయణమూర్తి నుంచి బాధ్యతలు తీసుకున్నారు. పంచాయతీరాజ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రెడ్డిపల్లి రమేష్ ఆధ్వర్యంలో ఉద్యోగులు స్వాగతం పలికారు. కాకినాడ జిల్లా ఎండోమెంట్ ఆఫీసర్‌గా అల్లు భవాని బాధ్యతలు చేపట్టారు. కాకినాడలోని దేవాదాయశాఖ కార్యాలయంలో ఆమె బాధ్యతలు తీసుకున్నారు. కాకినాడ పెద్ద మార్కెట్‌లోని శ్రీ నూకాలమ్మ దేవస్థానం ఈఓగా ఎం.మురళి వీరభద్రరావు బాధ్యతలు చేపట్టారు. కాకినాడ గాంధీ నగర్ వెంకటేశ్వర స్వామి ఆలయ ఈ ఓ గా చిట్టావజ్యల నాగ శ్రీనివాస సుబ్రహ్మణ్యం విధుల్లో చేరారు. కాకినాడ బంగారు చిన శోభనాద్రి సత్రం కార్యనిర్వహణాధికారిగా సిహెచ్ విజయభాస్కర్ రెడ్డి ఇదే రోజు విధులు స్వీకరించారు. శుక్రవారం దశమి మంచి రోజు కావడంతో కొత్తగా బదిలీ అయిన వారంతా ఇదే రోజు బాధ్యతల్లో చేరడంతో వారిని కలిసేందుకు వచ్చేవారితో ప్రభుత్వ కార్యాలయాలు కిటకిటలాడాయి. పైండా చలమయ్య కళ్యాణమండపం గ్రేడ్ వన్ కార్యానిర్వహణ అధికారిగా ఎం శ్రీదేవి బాధ్యతలు చేపట్టారు. జగన్నాధపురం గ్రూప్ టెంపుల్ ఈఓ గా పి.కే.లక్ష్మణరావు విధుల్లో చేరారు. కాకినాడ దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ కార్యాలయ సూపరింటెండెంట్ లు గా కృష్ణకుమారి, సోమరాజు బాధ్యతలు స్వీకరించారు.

# భౌతిక రసాయన గణిత శాస్త్రాలపై జాతీయ సదస్సు




ఏలేశ్వరం, మేజర్ న్యూస్ : ఏలేశ్వరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల భౌతిక శాస్త్ర , రసాయన శాస్త్ర మరియు గణిత శాస్త్ర విభాగాల ఆధ్వర్యంలో ఆరోగ్య రక్షణ శక్తి, పర్యావరణంలో న్యూక్లియర్ సైన్స్ అనే అంశంపై బాబా అటామిక్ రీసెర్ సెంటర్ విశాఖపట్నం వారితో కలిసి సంయుక్తంగా జాతీయ సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల అధ్యక్షులు డా. డి. సునీత అధ్యక్షత వహించి కళాశాలలో ఇటువంటి సదస్సు మొదటిసారిగా ఏర్పాటు చేసినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆన్లైన్ మరియు ఆఫ్లైన్ ద్వారా అభ్యర్థులు పాల్గొంటున్నారని న్యూక్లియర్ సైన్స్ అభివృద్ధి చెందిన తర్వాత మానవాళి అభివృద్ధిలో పెను మార్పులు సంభవించాయని పవరోత్పత్తిలో ఉండే సాంకేతిక పరిజ్ఞానం, క్యాన్సర్ వ్యాధిని గుర్తించడంలో కొత్త రకాల మందులు తయారీలోనూ, వ్యవసాయ రంగంలో అధిక ఉత్పత్తి, మానవ జీవితకాలం పెంచడంలోనూ వ్యాధి నిరోధకరకాల అభివృద్ధి చేయడంలో న్యూక్లియర్ సైన్సు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ కళాశాల విద్య జాయింట్ డైరెక్టర్ డా. చప్పిడి కృష్ణ ఆన్లైన్లో సదస్సు ముఖ్య ఉద్దేశ్యమన్నారు. విద్యార్థులకు ఏ విధంగా ఉపయోగపడుతుందో వివరించారు. తదుపరి బాబ అటామిక్ రీసెర్చ్ సెంటర్ విశాఖపట్నం శాస్త్రవేత్తలు డా. ఎం. వి. సూర్యనారాయణ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శక్తి మానవ విలువల్లో ప్రత్యేక పాత్ర పోషించి వారి అభివృద్ధికి దోహదపడుతుందని తెలియజేశారు. మరో శాస్త్రవేత్త డా. బి. గౌరీ శంకర్ డైరెక్టర్ ఆఫ్ అటామిక్ రీసెర్చ్ లో ఉండే వృత్తిపరమైన అవకాశాలు గూర్చి విద్యార్థులకు వివరించారు. బి ఏ ఆర్ సి శాస్త్రవేత్త డాక్టర్ ఎస్. డి. వి. ఎస్. జగన్నాథ రాజు డైరెక్టర్ ఆఫ్ అకాడమిక్ రీసెర్చ్ లో జరిగే భౌతిక శాస్త్ర పరిశోధన గూర్చి విద్యార్థులకు వివరించారు. మరో శాస్త్రవేత్త డా. కే. రాఘవేంద్ర ఇండియన్ ఫ్యూజన్ ప్రోగ్రాం గూర్చి విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా సదస్సు కన్వీనర్స్ డా. డి. చిన్నారావు, శ్రీ కే. వెంకటేశ్వర రావు ఈ సదస్సు ప్రాముఖ్యతని వివరించారు. ప్రోగ్రాం ఆర్గనైజర్స్ డా. ప్రయాగమూర్తి ప్రగడ, శ్రీ కె. సురేష్, అధ్యాపకులు శ్రీ వి. రామారావు, డాక్టర్ ఎస్. కె. మదీనా, శ్రీ వి. వి. ఎస్ ప్రసాదు విన్నకోట, శ్రీ బి. వీరభద్రరావు, లక్ష్మి, డాక్టర్ కే బంగార్రాజు, కుమారి మేరీ రోజ్ లీనా, పుష్ప, శ్రీ సతీష్, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
తూర్పుగోదావరి
శనివారం,
28 సెప్టెంబర్ 2024


## గొల్లప్రోలులో పెరుగుతున్న వరద నీరు



**- బిక్కుబిక్కుమంటున్న కాలనీ ప్రజలు**

**గొల్లప్రోలు,మేజర్ న్యూస్ :** ఇటీవల దక్షిణం మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావంతో రెండురోజుల నుంచి పడుతున్న భారీ వర్షాలకు కొండ కాలువ, శుద్ధ గడ్డ, పిబిసి కాలువలు ఎగువ ప్రాంతాల నుంచి వచ్చేవరద నీటితో కాలువలు ఉధృతంగా ప్రవహించి లోతట్టు ప్రాంతమైన గొల్లప్రోలు పట్టణ పరిధి జగనన్న కాలనీ, సూరంపేట ప్రాంతాలకు దారి మార్గం గుండా వరద నీరు చేరడంతో ఆ ప్రాంతాల ప్రజలకు మళ్లీ ఇక్కట్లు తప్పడం లేదు. గొల్లప్రోలు రైల్వే ట్రాక్ కింద దారి మార్గం జలమయంగా మారింది. దీనిపై సంబంధిత యంత్రాంగం అప్రమత్తమైంది.

## జడ్పీ సీఇఓగా లక్ష్మణరావు బాధ్యతలు స్వీకరణ



**కాకినాడ, మేజర్ న్యూస్ :** ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ (సిఇఓ)గా వివివిఎస్ లక్ష్మణ రావు బాధ్యతలు స్వీకరించారు. శుక్రవారం కాకినాడ నగరంలో ఉన్న జిల్లా పరిషత్ కార్యాలయంలోని తన చాంబర్కు చేరుకుని బాధ్యతలు తీసుకున్నారు. ఆయనకు ఇంచార్జ్ జిల్లా పరిషత్ సీఇఓ పాఠంశెట్టి నారాయణరావు బాధ్యతలు అప్పగించారు. లక్ష్మణరావు డ్వామా విభాగంలోని గరివిడి క్లస్టర్లో ఏపీడిగా పనిచేస్తూ పదోన్నతిపై సిఇఓగా వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా పరిషత్లో ఉన్న వివిధ విభాగాల అధిపతులతోనూ ప్రజా ప్రతినిధులతో జిల్లాపై సమగ్ర విశ్లేషణ సేకరించి ప్రజా ప్రతినిధులతో కలిసి జిల్లా పరిషత్ అభివృద్ధికి కృషి చేస్తానని సిఇఓ లక్ష్మణరావు తెలిపారు. ఈ సందర్భంగా సిఇఓ లక్ష్మణరావును జిల్లా పరిషత్ ఉద్యోగులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలిచ్చి స్వాగతించారు. అనంతరం సిఇఓ లక్ష్మణరావు జిల్లా కలెక్టర్ను కలిసేందుకు బయలుదేరారు.

# గురుకుల ప్రిన్సిపాల్, పీడీను సస్పెండ్ చేయాలి

**- గురుకులం డిప్యూటీ సెక్రటరీకు ఫిర్యాదు**

**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** రంపచోడవరం ఏపిఆర్ బాలికల జూనియర్ కాలేజ్ విద్యార్థులపై నిరంకుశంగా ప్రవర్తించిన ప్రిన్సిపాల్ బి.ప్రసూన, పీడీ పై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని, వారిని తక్షణమే సస్పెండ్ చేయాలని ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు మట్ల వాణిశ్రీ, ఈ.సిరిమల్లిరెడ్డి డిమాండ్ చేశారు. ఈ విషయంపై ఏపీ గురుకులం డిప్యూటీ సెక్రటరీని అమరావతిలో కలిసి వినతి పత్రాన్ని ఇచ్చినట్లు గిరిజన సంఘం నాయకులు శుక్రవారం తెలిపారు.ఈ సందర్భంగా ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా నాయకులు మాట్లాడుతూ రంపచోడవరం బాలికల గురుకుల కళాశాలలో చదువుతున్న విద్యార్థినిలపై నిరంకుశంగా ప్రవర్తించడమే కాకుండా ఒక్కొక్క విద్యార్థినితో 100 నుండి 300 గుంజీలు తీయించి, గురుకుల కళాశాల లో 320 మంది విద్యార్థినుల అనారోగ్యానికి కారణమైన కళాశాల ప్రిన్సిపాల్, పీడీను తక్షణమే సస్పెండ్ చేయాలని ఆంధ్రప్రదేశ్



గురుకులం డిప్యూటీ సెక్రటరీకి వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగిందన్నారు. బాధ్యతరహితంగా ప్రవర్తించడమే కాకుండా నిరంకుశంగా వ్యవహరించి విద్యార్థినుల అనారోగ్యానికి కారణం కావడమే కాకుండా విషయం బయటకు తెలియకుండా చేయాలని చూడటం మరింత తప్పుడు ఆలోచన అని నాయకులు తెలియజేసారు. ఇలాంటి అధికారుల వల్ల గిరిజన విద్యార్థులు విద్యకు దూరం అయ్యే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. తక్షణమే చర్యలు తీసుకోవలసిన ఐటీడీఏ అధికారులు ప్రిన్సిపాల్ని సపోర్ట్ చేసి, హాస్పిటల్లో ట్రీట్మెంట్ పొందుతున్న విద్యార్థినులను తిట్టినట్టు పేర్కొన్నారు. గిరిజన ప్రాంత హక్కుల రక్షణకై నియమించబడిన అధికారులే వేధింపులకు గురిచేస్తున్నవారికి కొమ్ము కాస్తుంటే విద్యార్థుల బాధలు ఎవరికీ చెప్పుకోవాలని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కాబట్టి అమరావతి గురుకులం డిప్యూటీ సెక్రటరీ వెంటనే స్పందించి గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ బి.ప్రసూన, పీడీ పై విద్యాహక్కు చట్టం ప్రకారం తక్షణమే కఠిన చర్యలు తీసుకొని వారిద్దరిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. వారిపై ఎటువంటి చర్యలు తీసుకోకపోతే విద్యార్థి తల్లిదండ్రులతో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని వారు హెచ్చరిక చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు ఈ.సిరిమల్లె రెడ్డి, రంపచోడవరం మండల నాయకురాలు బి.రత్న కుమారి పాల్గొన్నారు.

## కొవ్వూరు సబ్ రిజిస్టర్గా కే.సుందర్రావు



**కొవ్వూరు,మేజర్ న్యూస్ :** కొవ్వూరు సబ్ రిజిస్టర్గా కే. సుందర్రావు శుక్రవారం నాడు బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేసిన సబ్ రిజిస్టర్ ఈ. వెంకటేశ్వరరావు బదిలీపై అనంతపల్లి వెళ్లారు. కొవ్వూరు సబ్ రిజిస్టర్గా పనిచేస్తున్న సుందర్ రావు పిడింగోయి నుండి బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రిజిస్ట్రేషన్ కార్యకలాపాలు పారదర్శకంగా నిర్వహిస్తామన్నారు.

## వెంకన్న సన్నిధిలో మార్కెటింగ్ శాఖ కమిషనర్



**ఆత్రేయపురం,మేజర్న్యూస్ :** కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వరస్వామివారిని శుక్రవారం రాష్ట్ర మార్కెటింగ్ శాఖ కమిషనర్ విజయ సునీత దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈమెకు ఆలయ అర్చక బృందం ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి స్వామివారి చరిత్ర గురించి వివరించారు. డిప్యూటీ కమిషనర్ చక్రధర్రావు, సిబ్బంది స్వామివారి చిత్రపటం అందించారు.

## విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించి కళాశాలకు తల్లిదండ్రులకు మంచి పేరును తేవాలని మహాత్మా గాంధీ కళాశాల కరస్పాండెంట్ సెక్రెటరీ పిఎస్ రాజు అన్నారు. 26న నియోజవర్గ స్థాయిలో ఎస్.జి.ఎఫ్.ఐ. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆటల పోటీలు సందర్భంగా ఊబలంక జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో జరిగిన స్పోర్ట్స్ లో మహాత్మా గాంధీ హై స్కూల్ విద్యార్థులు ప్రధమ ద్వితీయ తృతీయ ప్లేసులు సాధించిన వై.హనీ దివ్య తేజ,ఏ.నిహారిక జిల్లా స్థాయికి సెలక్షన్ అయ్యారు. వీరితోపాటు వి.శాహిని, కే.అమృత వర్షిని, ఎన్.నాగ వైష్ణవి, ఎల్.శ్రావ్య, ఎస్.షర్మిల కూడా విజయాలు సాధించారు. వీరందరిని ఆయన అభినందించి మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్.మురళీకృష్ణ, వ్యాయామ ఉపాధ్యాయులు ఎన్.రవిరాజు, టి.మంగలక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మహిళల ఆరోగ్యంపై అవగాహన సదస్సు



**అల్లవరం, మేజర్ న్యూస్ :** లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎ.ఎస్.ఎ. హాస్పిటల్ వారిచే యెంట్రుకోన గ్రామ సర్పంచ్ తిక్కిరెడ్డి శ్రీనివాస్ గారి సమక్షంలో మహిళల ఆరోగ్యం – అవగాహన సదస్సు యెంట్రుకోన గ్రామంలో జరిగింది. మహిళలో వచ్చు ఆరోగ్య సమస్యలు, సంతాన సమస్యలు, పీసీఓడీ, గర్భాశయ క్యాన్సర్ మొదలగు ఆరోగ్య సమస్యలపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎ.ఎస్.ఎ. హాస్పిటల్ డా. సలాది శార్వాణి, గ్రామ సర్పంచ్ తిక్కిరెడ్డి శ్రీనివాస్, ఫౌండేషన్ ప్రెసిడెంట్ & ఫౌండర్ కొలిశెట్టి తాతాజీ, హనుమాన్ బుజ్జి, చీకట్ల కిరణ్ కుమార్, ఆర్.కె. నాయుడు ఆకుల, వాన కేశవ , అపెక్స్ ప్రసాద్, చెట్ల మంగతాయారు, అనేక మంది మహిళలు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధికి రూ.లక్ష విరాళం



**కొత్తపేట, మేజర్ న్యూస్ :** ఇటీవలే కురిసిన వర్షాలకు వరదలతో నష్టపోయిన బాధితులకు సాయంగా మండలంలోని వాడపాలెం గ్రామా నికి చెందిన జనసేన అధ్యక్షుడు,శ్రీ లక్ష్మీ కేబుల్ అధినేత బండారు నరసింహ మూర్తి(అబ్బులు),సాధనాల శివాజీలు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ను అమరావతి ఆయన కార్యాల యంలో మర్యాదపూర్వకంగా కలిసి సీఎం సహాయ నిధికి రూ.లక్ష విరాళాన్ని చెక్కు రూపంలో శుక్రవారం అందజేశారు.ఈ సందర్భ ంగా ముఖ్యమంత్రి వీరిని అభినందించారు.ఈ కార్యక్రమంలో పచ్చిపులుసు గుప్తా,బండారు పెద్ద నాగన్న పాల్గొన్నారు.

### పారిశుధ్య ప్రణాళికపై కానూరు పంచాయతీ వద్ద గ్రామసభ



**పెరవలి, మేజర్ న్యూస్ :**కానూరు గ్రామ పంచాయితీ వద్ద సెప్టెంబర్ 27వ తేదీ శుక్రవారం ఇది మంచి ప్రభుత్వం, స్వర్ణాంధ్ర –2047, స్వచ్ఛత హై సేవా 2024,100 రోజుల పారిశుధ్య ప్రణాళిక పై గ్రామ సభ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి గ్రామ సర్పంచ్ భావన మధు పూర్ణ చందు ఉప సర్పంచ్ అనపర్తి నరసింహారావు,ఎంపీటీసీ సభ్యులు కోలా లక్ష్మీపార్వతి సీతయ్య నాయుడు, బూరుగుపల్లి రాజు వార్డు సభ్యులు, ఎన్డీఏ కూటమినాయకులు,సచివాలయం సిబ్బంది,ప్రజలు పాల్గొన్నారు.

## పెద్దాపురం సబ్ రిజిస్ట్రార్గా పి.విజయలక్ష్మీ



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం సబ్ రిజిస్ట్రార్గా శుక్రవారం పి.విజయలక్ష్మీ బాధ్యతలు స్వీకరించారు. సాధారణ బదిలీలలో భాగంగా ఈమె జగ్గంపేట నుండి పెద్దాపురం సబ్ రిజిస్ట్రార్గా రావడం జరిగింది. ఈమెను సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ సిబ్బంది, దస్తావేజు లేఖర్లు పాణంగిపల్లి భోగరాజు, పాణంగిపల్లి చలపతి, కలిదిండి కమలాకర్, మంగపతిరావు తదితరులు ఆమెను మర్యాదపూర్వకంగా కలుసుకుని అభినందించినవారిలో ఉన్నారు. ఇప్పటివరకు ఇక్కడ సబ్ రిజిస్ట్రార్గా విధులు నిర్వహించిన వి.వెంకటేశ్వరరావు సాధారణ బదిలీలలో భాగంగా మలికిపురం సబ్ రిజిస్ట్రార్గా వెళ్ళారు.

## స్వచ్ఛత హీ సేవ కార్యక్రమం నిర్వహించిన పారిశుధ్య సిబ్బంది



**పెద్దాపురం రూరల్, మేజర్న్యూస్ :** పెద్దాపురం పురపాలక సంఘం పరిధిలో శుక్రవారం మున్సిపల్ కమీషనర్ కె.వి.పద్మావతి ఆదేశాల మేరకు శానిటరీ సిబ్బంది స్వచ్ఛత హీ సేవలో భాగంగా ప్రపంచ పర్యాటక దినోత్సవం పురస్కరించుకుని, స్థానిక ఎల్ఐసి పార్క్ నందు సుందరీకరణ కార్యక్రమం చేపట్టారు. దీనిలో భాగంగా పారిశుధ్య సిబ్బంది పార్కు శుభ్రం చేసి పార్కు పరిసరాలలో ఉన్న పిచ్చి మొక్కలను తొలగించడం జరిగింది. ఈ సందర్భంగా కమీషనర్ పద్మావతి మాట్లాడుతూ పార్కులు ఆహ్లాదంతో పాటు మానసిక ప్రశాంతతను కలిగిస్తాయని, ప్రతీరోజు ఒక గంట యోగా చేస్తే మానసిక ప్రశాంతతతో పాటు ఆరోగ్యవంతంగా ఉండడానికి అవకాశం ఉటుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ ఆదినారాయణ, శానిటరీ సెక్రటరీలు దుర్గాప్రసాద్, రమణ, సత్తిబాబు, జయరావు, వరప్రసాద్, హైమ, ప్రత్యూష, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 30న మున్సిపల్ కౌన్సిల్ సమావేశం



**పెద్దాపురం,మేజర్న్యూస్:** ఈ నెల 30వ తేదిన సోమవారం ఉదయం 11 గంటలకు, మున్సిపల్ కౌన్సిల్ హాలు నందు కౌన్సిల్ సాధారణ సమావేశం మున్సిపల్ ఛైర్పర్సన్ బొడ్డు తులసి మంగ తాయారు అధ్యక్షతన నిర్వహించబడునని, కమీషనర్ కె.వి.పద్మా వతి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె తెలుపుతూ ఈ సమావేశంలో మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు, కోఆప్షన్ మెంబర్లు పాల్గొననున్నారని, కమీషనర్ తెలిపారు. కావున పురపాలక సంఘ వివిధ శాఖల విభాగాధిపతులు విధిగా హాజరు కావాలని, కమీషనర్ తెలిపారు.

### మరిడమ్మ అమ్మవార్కి బంగారు, వెండి పుష్పాలతో పుష్పార్చన



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానం నందు శుక్రవారం ఆలయ అసిస్టెంట్ కమీషనర్ కె.విజయలక్ష్మీ ఆధ్వర్యంలో వేదపండితులు మరిడమ్మ అమ్మవారిని బంగారు పుష్పాలు, వెండి పుష్పాలతో అర్చన కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో భక్తులు, వేదపండితులు ఐ.వి.ప్రసాదశర్మ, ఎన్.వి.శాస్త్రి, శంకర శాస్త్రి, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# 28, 29 తేదిల్లో పర్యాటక ప్రదేశాలకు అనుమతించం!

**- ఐటీడీఏ పీవో సింహాచలం, సబ్ కలెక్టర్ కల్పశ్రీ**





**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** ఈనెల 28, 29 తేదీలలో ఏజెన్సీ ప్రాంతాల్లోని పర్యాటక ప్రదేశాలకు పర్యాటకులను ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించమని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం, రంపచోడవరం సబ్ కలెక్టర్ కెఆర్ కల్పశ్రీ వేరువేరు ప్రకటనలు ద్వారా శుక్రవారం తెలియజేశారు. ఈ సందర్భంగా రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి సింహాచలం మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో భారీ వర్షాలు కురుస్తున్న కారణంగా ఈ నెల 28, 29వ తేదీలు (శనివారం, ఆదివారం) గిరిజన ప్రాంతాల్లోని పర్యాటక ప్రదేశాల్లోని జలపాతాలు, కొండ వాగులు వద్దకు పర్యాటకులకు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతి ఉండదని తెలిపారు. అదేవిధంగా తుఫాను కారణంగా భారీ వర్షాలు కురుస్తున్నందున కొండ కాలువలు పొంగుతున్నందున ప్రమాదాలు జరగకుండా పర్యాటకులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఏజెన్సీ ప్రాంతంలో వివిధ గ్రామాల మధ్య కాలినడకన కాలువలు దాటవద్దని ఏజెన్సీ ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు.

రంపచోడవరం సబ్ కలెక్టర్ కల్పశ్రీ మాట్లాడుతూ తుపాను కారణంగా భారీ వర్షాలు కురుస్తున్న కారణంగా ఏజెన్సీ ప్రాంతంలోని కొండ కాలువలు ఉప్పొంగి ప్రవహిస్తున్న నేపథ్యంలో ప్రమాదాలు జరగకుండా నివారించేందుకు ఏజెన్సీలో పర్యాటక ప్రదేశాలకు టూరిస్టులకు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతి ఉండదని ఆమె తెలిపారు. అదేవిధంగా పర్యాటక ప్రాంతాలకు వచ్చే టూరిస్టులు ఈ విషయాన్ని గమనించి, ముందు జాగ్రత్తలు తీసుకోవాలని సబ్ కలెక్టర్ తెలిపారు. మారేడుమిల్లి సమీపంలోని జలతరంగిణి జలపాతం వద్ద ఈనెల 22వ తేదిన జరిగిన ప్రమాదంలో ఇరువురు వైద్య విద్యార్థులు మృతి చెందడం, మరో వైద్య విద్యార్థి హరదీప్ ఆచూకీ ఇప్పటివరకు తెలియకపోవడంతో గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి.


## సనాతన ధర్మ పరిరక్షకుడు పవన్ కళ్యాణ్



**- పవన్కు మద్దతుగా ప్రాయశ్చిత్త దీక్ష**
**- పిఠాపురం జనసేన నాయకులు బి.యన్ రాజు**

**పిఠాపురం, మేజర్ న్యూస్ :** కోట్లాదిమంది భక్తులు అతి పవిత్రంగా భావించే తిరుమల పుణ్యక్షేత్రంలో గత ప్రభుత్వంలోనివైసీపీ నాయకులు అనేక అపవిత్ర కార్యక్రమాలకు పాల్పడ్డారని పిఠాపురం జనసేన నాయకులు బి.ఎన్ రాజు విమర్శించారు. తిరుమలలో జరిగిన ఘటనలపై జనసేన అధ్యక్షులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేపట్టిన ప్రాయశ్చిత్త దీక్షకు మద్దతుగా పిఠాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ మర్రెడ్డి శ్రీనివాస్ ఆధ్వర్యంలో పిఠాపురం బంగారం మా రావిచెట్టు సెంటర్లో చేపట్టిన దీక్ష శిబిరంలో జనసేన అధ్యక్షులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్కు మద్దతుగా పిఠాపురం జనసేన నాయకులు బి.ఎన్ రాజు దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ కోట్లాదిమంది భక్తుల కొంగుబంగారమైన వెంకటేశ్వర స్వామి సన్నిధిలో, పవిత్రమైన తిరుమల తిరుపతి ఆలయంలో గత ప్రభుత్వ హయాంలో జరిగిన నెయ్యి కల్తీ వంటి ఘటనలో చాలా బాధాకరమన్నారు. జరిగిన పాపానికి ప్రాయశ్చిత్తంగా జనసేన అధ్యక్షులు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రాయశ్చిత్త దీక్ష చేపట్టారని, ఆయనకు మద్దతుగా పిఠాపురంలో దీక్ష చేపట్టడం జరిగిందన్నారు. గత ప్రభుత్వ వైసిపి నాయకులు జరిగిన అపచారాన్ని తెలుసుకొని మాట్లాడాలని, ప్రాయశ్చిత్త దీక్ష చేపట్టిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పై లేనిపోని ఆరోపణలు చేయడం సిగ్గుచేటు అన్నారు. సనాతన ధర్మ పరిరక్షకులు, ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండే వ్యక్తి పవన్ కళ్యాణ్ అని, అలాంటి మహోన్నత వ్యక్తిపై లేనిపోని నిందారోపణలు చేయడం తగదన్నారు. సీఎం చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్ర అభివృద్ధి కొరకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అహర్నిశలు శ్రమిస్తున్నారని తెలిపారు. పవిత్రమైన తిరుమల తిరుపతి దేవస్థానంలో జరిగిన ఘటనలపై ఎప్పటికైనా వైసీపీ నాయకులు ఆత్మ విమర్శ చేసుకుని మాట్లాడితే బాగుంటుందని అన్నారు. పిఠాపురం నియోజకవర్గ ఇన్చార్జి మర్రి రెడ్డి శ్రీనివాస్ ఆధ్వర్యంలో పిఠాపురంలో బి.యన్ రాజు చేపట్టిన దీక్షకు మద్దతుగా జనసేన నాయకులు వీర మహిళలు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు సూరవరపు సురేష్, మార్నీడి రంగబాబు, బొలిశెట్టి చక్రధర్, చక్రవర్తుల శ్రీను, జనసేన నాయకులు వీర మహిళలు పాల్గొన్నారు.

## సరిగమప సీజన్ 16 ది నెక్స్ట్ సింగింగ్ యూత్ ఐకాన్ గ్రాండ్ లాంచ్




**- ఈ ఆదివారం సాయంత్రం 6 గంటలకు**
**- అక్టోబర్ 6 నుండి ప్రతి ఆదివారం రాత్రి 9 గంటలకు, మీ జీ తెలుగులో..!**

**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** జీ తెలుగు ఆవిర్భావం నుంచి విలక్షణమైన ఫిక్షన్, నాన్ ఫిక్షన్ షోలు, సూపర్ హిట్ సినిమాలతో ప్రేక్షకులకు అంతులేని వినోదం అందించేందుకు నిరంతరం కృషి చేస్తోంది. వినోదాల పరంపరను కొనసాగిస్తూ జీ తెలుగు పాపులర్ షో సరిగమప సరికొత్త సీజన్తో వచ్చేస్తోంది. మట్టిలోని మాణిక్యాలను వెలికితీస్తూ అత్యంత ప్రేక్షకాదరణతో విజయవంతంగా 15 సీజన్లు పూర్తిచేసుకున్న జీ తెలుగు సరిగమప తన తదుపరి సీజన్ను ఘనంగా ప్రారంభిస్తోంది. సరిగమప సీజన్ –16 ది నెక్స్ట్ సింగింగ్ యూత్ ఐకాన్ సెప్టెంబర్ 29న, సాఎం 6:00 ప్రారంభం, అక్టోబర్ 6 నుండి ప్రతి ఆదివారం రాత్రి 9 గంటలకు మీ జీ తెలుగులో మాత్రమే!తెలుగు రాష్ట్రాలతో పాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రతిభావంతులైన గాయకులకు ప్రోత్సహించే లక్ష్యంతో డ్యాన్సింగ్, సింగింగ్ షోలతో మట్టిలో మాణిక్యాలను గుర్తిస్తోంది జీ తెలుగు. ఇందులో భాగంగానే విజయవంతంగా 15 సీజన్లు పూర్తి చేసుకున్న సింగింగ్ షో 'స రి గ మ ప' కొత్త సీజన్ ప్రారంభం కానుంది. ఈ సీజన్లో గాయనీ గాయకులు విలేజ్ వోకల్స్, సిటీ క్లాసిక్స్, మెట్రో మెలోడీస్ అనే మూడు జట్లుగా పోటీపడతారు. ఈ జట్లకు మెంటర్లుగా రేవంత్, రమ్య బెహరా, అనుదీప్ దేవ్ నాయకత్వం వహిస్తారు. ఈ సీజన్ కు ఎనర్జిటిక్ యాంకర్ శ్రీముఖి వ్యాఖ్యాతగా వ్యవహరిస్తుండగా, సంగీత దర్శకుడు కోటి, ప్రముఖ గాయని ఎస్పీ శైలజ, పాటల రచయిత కాసర్ల శ్యామ్ న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించనున్నారు. జీ తెలుగు చీఫ్ కంటెంట్ ఆఫీసర్ – అనురాధ గూడూరు మాట్లాడుతూ, "యువ, అసాధారణ ప్రతిభావంతులకు ఎల్లప్పుడూ లాంచ్ ప్యాడ్ గా ఉన్న జీ తెలుగు సరిగమప సీజన్ 16 ను ప్రారంభించడం చాలా సంతోషంగా ఉంది. ఈ సీజన్లో సింగింగ్ యూత్ ఐకాన్ కోసం పోటీ జరుగుతుంది. ప్రతి సీజన్ మాదిరిగానే ఈ సీజన్లోనూ ప్రతిభావంతులైన గాయనీ గాయకులను ప్రోత్సహించడమే మా లక్ష్యం. ఇప్పటికే మనం చూసిన ఎనర్జీ, ప్యాషన్, టాలెంట్ చెప్పుకోదగ్గవి. తమ కలలను నిజం చేసుకోవడమే కాకుండా లక్షలాది మందికి స్ఫూర్తినిచ్చే ఓ వేదికను అందించడమే మా ఉద్దేశం. ఈ సీజన్ ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంటుందని ఆశిస్తున్నాం' అంటూ ధీమా వ్యక్తం చేశారు.

## దోషులను కఠినంగా శిక్షించాలి



**అల్లవరం, మేజర్ న్యూస్ :** విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో అల్లవరం మండలం మొగలమూరు గ్రామంలో శ్రీ తిరుమల తిరుపతి దేవస్థానం లడ్డు జంతు కలేబరాల నెయ్యితో తయారుచేసి హిందువుల మనోభావాలను దెబ్బతీయడమే కాక, హిందువులను అవమానించడమె అవుతుంది. ఇదే విధంగా ఏ వర్గంలోనైనా జరిగితే ఈ పాటికి రాష్ట్రం అల్లకల్లోలంగా మారేది. కానీ హిందువులు శాంతియుతంగా తమ హక్కులను కాపాడుకుని, పోరాడే యోధులు ఎవరికి ఏ హాని కలిగించని శాంతమూర్తులు. తిరుమల తిరుపతి దేవస్థానంలో జరిగిన అపచారం సహించరాని నేరం. దీనికి సంబంధించిన దోషులను కఠినంగా శిక్షించాలని జైశ్రీరామ్ గోవిందా నినాదంతో ర్యాలీ నిర్వహించి నిరసన వ్యక్తం చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మొగలమూరు గ్రామ సర్పంచ్ రాయుడు విష్ణు,అల్లవరం మండల ధర్మ రక్షక్, గుడాల పుల్లయ్య శెట్టి, బిజెపి అల్లవరం మండల ప్రధాన కార్యదర్శి కట్టా నారాయణమూర్తి,యాళ్ళ సురేష్, అల్లు యుగంధర్, కాంద్రేగుల రమేష్, కాంద్రేగుల కృష్ణ, కట్టా బుజ్జి,కాంద్రేగుల త్రిమూర్తులు, బాలం యేసు బాబు, కాంద్రేగుల గొబ్బిలి, దొమ్మేటి శ్రీనివాస్, యాళ్ల బిందాస్, మట్టపర్తి సత్య, కాంద్రేగుల దిలీప్, కొల్లు స్వామి తదితరులు పాల్గొన్నారు.